అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
బుధవారం 12, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :30 | పేజీలు :04

## మటన్ వండలేదని మర్డర్ చేసిండు

- ప్రాణం తీసిన మాంసం కూర
- భార్యను హత్య చేసిన భర్త
- మానుకోట జిల్లాలో దారుణం

05

## వ్యాధులకు కారణం మానసిక స్థితే..



- కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రాంచంద్రం
- వర్సిటీలో ముగిసిన జాతీయ సదస్సు

05

# సన్నబియ్యం మింగుతున్నరు

## రేషన్ డీలర్ల నయా దందా..

- అక్రమార్కులకు ఆహారంగా మారుతున్న వైనం
- వరంగల్ కేంద్రంగా ఓ వ్యాపారి ఇష్టారాజ్యం
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం పక్కదారి

04


పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్‌బియ్యం కొందరు అక్రమార్కులకు ఆహారంగా మారుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లు ఖర్చు చేసి పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా పక్కదారి పడుతోంది. ముఖ్యంగా ఇటీవలి కాలంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం దందా జోరుగా సాగుతోంది. బోనస్ కోసం రైతులు పండించడంతో సన్నవడ్లు సాగు పెరిగింది. ప్రభుత్వం కొనుగోలు చేసే దాంట్లో సన్న వడ్లే ఎక్కువగా ఉంటున్నాయి. రైస్ మిల్లుల నుంచి ఎంఎల్ఎస్ పాయింట్లకు ఎక్కువశాతం సన్న బియ్యమే వస్తోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని అధికారికంగా ప్రకటించకపోవడంతో కొందరు రేషన్ డీలర్లు, సివిల్ సప్లై అధికారులు, వ్యాపారులకు కలిసి వస్తోంది. ముఖ్యంగా కొందరు రేషన్ డీలర్లు.. కార్డుదారులకు సన్నబియ్యం ఇవ్వకుండా వ్యాపారులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈవిషయం కార్డుదారులకు తెలియక దొడ్డు బియ్యం లెక్కనే కిలోకు రూ. 8 నుంచి 10 వరకు తీసుకుంటూ నష్టపోతున్నారు. ఇప్పటికే సన్నబియ్యం పంపిణీలో గోడౌన్ ఇన్‌చార్జిలు క్వింటాల్ రూ. 2 వందలు కమీషన్ తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. తాజాగా రేషన్ డీలర్లు, వ్యాపారులు కుమ్మక్కై సన్నబియ్యాన్ని బుక్కుతూ కార్డుదారులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి



### ఆదాయం రూ. 18 వేల కోట్లు..

## ఖర్చులు రూ. 22 వేల కోట్లు..



- మిగిలిన ఖజానాతోనే సర్కార్ నడిచేది
- జీతాలు ఓ రోజు అటో .. ఇటో అయితే అర్థం చేసుకోండి
- ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే..
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- రవీంద్రభారతిలో కొలువుల పండుగ
- జూనియర్ లెక్చరర్లకు నియామక పత్రాలు

05

### ఘనంగా ఎల్బీ విద్యా కళాశాల

## వార్షికోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రియాజ్

05

# అసలేం జరిగింది ?

సక్సేషన్‌ను అడ్డుపెట్టుకొని వారసత్వ ఆస్తి మార్పిడి విషయంలో తహసీల్దార్ రూ. 24 లక్షలు డిమాండ్ చేసినట్లు అక్షరదర్బార్ పత్రికలో రెండు రోజులు ప్రచురితమైన కథనాలు రెవెన్యూశాఖలో కలకలం రేపాయి. హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని ఓగ్రామంలో 24 ఎకరాలకుపైగా భూమికి సంబంధించి వారసత్వ హక్కు పత్రాల కోసం రెండున్నర ఏండ్ల క్రితం అప్పటి తహసీల్దార్ బాధితుడిని ఎకరానికి రూ. 1 లక్ష చొప్పున మొత్తం 24 లక్షలు డిమాండ్ చేశాడంటూ అక్షరదర్బార్ వెలుగులోకి తేవడంతో ప్రభుత్వ నిఘా వర్గాలు రంగంలోకి దిగాయి. ఈ మొత్తం వ్యవహారంపై అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. అసలు 24 ఎకరాలకు వారసులు ఎవరు? అప్పటి మండల రెవెన్యూ ఆఫీసర్ సక్సేషన్ ఫైల్‌ని హోల్డ్‌లో ఎందుకు పెట్టారు ? వారసుడికి తెలియకుండానే తన తండ్రి పేర ఉన్న భూమిని ముగ్గురి పేర అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసేందుకు స్కెచ్ వేసిందెవరు ? అన్న విషయాలపై కూపీ లాగుతున్నట్లు సమాచారం. గతంలో ఆత్మకూరులో పనిచేసిన సదరు తహసీల్దార్ ప్రస్తుతం ఇదే జిల్లాలోని మరో మండలంలో విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిసింది. అంతేగాక ఇక్కడ కూడా సార్ తగ్గేదేలే అన్నట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఇటీవల పెద్ద ఎత్తున ఆరోపణలు రావడంపైనా నిఘా అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. - అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

### సంచలనం సృష్టించిన అక్షరదర్బార్ కథనాలు

- రంగంలోకి ప్రభుత్వ నిఘా వర్గాలు
- 24 ఎకరాల భూమి అక్రమ రిజిస్ట్రేషన్ పన్నాగంపై ఆరా..
- ఆత్మకూరులోని అప్పటి తహసీల్దార్ వ్యవహారంపై కూపీ..
- ప్రస్తుతం హన్మకొండ జిల్లాలోనే విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం
- త్వరలోనే ప్రభుత్వానికి అధికారుల నివేదిక
- రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో తీవ్ర చర్చనీయాంశం

04



అక్షర దర్బార్
voice of the people



## గీత కార్మికుడిని పరామర్శించిన గోపా నాయకులు

అక్షర దర్బార్, తొర్రూరు : మండలంలోని సోమారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు రావుల దామోదర్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడి కాలు విరగడంతో బుధవారం గోపా సంఘం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..తాటి చెట్టు నుంచి పడిన గీత కార్మికులకు ప్రభుత్వం వెంటనే ఎక్సిగ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని, అంగవైకల్యం చెంది ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని, తాటి కల్లు అమ్ము కొని జీవించే గీత కార్మికులకు ఆర్థిక సహాయం, కాటమయ్య రక్షణ కవచాలు కూడా వెంటనే గీత కార్మికులకు ఇవ్వాలని కోరారు. కల్లు గీత కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కంఠ మహేశ్వర గౌడ సంఘం తొర్రూరు అధ్యక్షులు నిమ్మల శేఖర్ గౌడ్, గౌడ సహకార పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు రావుల సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి...

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు

అక్షర దర్బార్/కేసముద్రం : సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాదిగలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ కేసముద్రం మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు అన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో రిలే నిరవధిక దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలను విడుదల చేయడం ఆపాలని మాదిగలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వల్లందాస్ మహేష్ మాదిగ, మామిళ్ల ప్రేమ్ కుమార్ మాదిగ, కొమ్ము యాకయ్య మాదిగ, దుర్గం ఆకాష్ మాదిగ, గుజ్జునూరి నవీన్ మాదిగ, కొమ్ము రాధా, కొమ్ము బొందమ్మ, పందుల అనసూర్య తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

అక్షర దర్బార్, మల్హర్ : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో ఇల్లు పాక్షికంగా దగ్ధం కాగా మరొక ఇల్లు పూర్తిగా అగ్ని ప్రమాదంలో బుగ్గిపాలయింది. పూర్తిగా కాలిపోయిన బాధిత కుటుంబమైన ఇందారపు కుమార్ కుటుంబానికి బుధవారం ఏఎంఆర్ సంస్థలో పనిచేస్తున్న తోటి కార్మికులు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిక్క లక్ష్మణ్, మేనం సతీష్, శ్రీనివాస్, సుంకు రాజమౌళి, తోటి కార్మికులు పాల్గొన్నారు.

# నడికూడలో రోడ్డు ప్రమాదం..

### ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడిన కూలీల ట్రాలీ..

### ఐదుగురికి తీవ్రగాయాలు...



అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో పెట్రోల్ బంక్ సమీపంలో కూలీలతో వెళుతున్న ఆటో ట్రాలీ.. ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడింది. ఈ ఘటనలో ఐదుగురు కూలీలకు తీవ్ర గాయాలు కాగా 10 మందికి స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. స్థానికుల కథనం ప్రకారం.. కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన మహిళలు పరకాల మండలం మల్లకపేట గ్రామానికి కూలికి వెళ్లి పనులు ముగించుకొని తిరిగి వస్తుండగా నడికూడ పెట్రోల్ పంపు వద్ద ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనని ట్రాలీ ఆటో డ్రైవర్ తప్పించబోయి అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టి బోల్తాపడింది. దాంతో అందులో ప్రయాణిస్తున్న కూలీలకు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 సహాయంతో కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించగా ఐదుగురికి తీవ్రంగా, 10 మందికి స్వల్ప గాయాలు అయ్యాయని తెలిపారు. తీవ్ర గాయాలు అయిన ఐదుగురిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

# రాజకీయ లబ్ధి కోసమే మాజీ ఎమ్మెల్యే ధర్నా..

- చలివాగుతో వ్యాపారం చేసిన ఘన చరిత్ర ఆయనది
- రైతుల ఆందోళన చెందవద్దు... పంటలకు రక్షణగా ఉంటాం..
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్, శాయంపేట : భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి రాజకీయ లబ్ధి కోసమే రైతులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ధర్నా పేరుతో దివాలాకోరు రాజకీయాలు చేస్తున్నాడని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ధ్వజమెత్తారు. మండలంలోని చలివాగులో పరివాహక ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని



మాజీ ఎమ్మెల్యే ధర్నా నిర్వహించిన నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి బుచ్చిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. రైతులు బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి , ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారి పంటలకు కాంగ్రెస్ మండల నాయకులు రక్షణగా ఉంటారని భరోసా ఇచ్చారు. భూగర్భ జలాలు అడుగంటిన తరుణంలో చలివాగులో వీటి లెవెల్స్ తగ్గడం జరిగిందని, అందుకు రైతులకు ఇబ్బంది కలగకుండా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో అధికారులపై ఒత్తిడి తీసుకు వచ్చి నీటి లిఫ్టింగ్ నిలిపివేయించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, వలి హైదర్, దుబాసి కృష్ణమూర్తి, వైద్యుల వెంకటరాజు రెడ్డి, ఆదిరెడ్డి, లడే రాజ్ కుమార్, ఐలయ్య, కట్టయ్య, మార్కండేయ, డిటి రెడ్డి, బాసివి రవి, సదయ్య, జక్కుల నరేష్, రాజు, జగన్, రాజయ్య, రజనీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ నేతల భూ కబ్జాలకు

# పోలీస్ అధికారుల పూర్తి సహకారం

### నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట, అక్షర దర్బార్ : నర్సంపేట ప్రాంతంలో జరుగుతున్న భూకబ్జాలు, సంఘటనలకు నర్సంపేట పోలీసుల సహకారం పూర్తిగా ఉందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి సామాన్యుడికి న్యాయం అందకపోవడంతో పాటు పైగా తప్పుడు కేసులు బనాయిస్తూ భయపెడుతున్నారన్నారు. కొత్త సీపీ, డీసీపీ, కలెక్టర్ నర్సంపేట ప్రాంతంలో జరుగుతున్న సంఘటనల మీద ఒక రోజు సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. భూకబ్జాలకు రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారులు సహాయం చేయడంతోనే మంగళవారం రోజు జరిగిన రెండు సంఘటనలు నిదర్శనమని, వాటికి వారే బాధ్యత వహించాలన్నారు. ఈ భూకబ్జాలలో రెవెన్యూ, మున్సిపల్ , పోలీస్ అధికారులందరు వాటాదారులేనని ఆరోపించారు. కోర్టు తీర్పును కూడా పరిగణనలోకి తీసుకోకపోవడం అంటే వారి పనితీరుకు నిదర్శనమన్నారు. మార్చి 13 వరకు స్టే ఉన్న కూడా ఎందుకు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు . రోడ్డు క్లోజ్ చేస్తే పోలీస్ బారికేడ్ ఎలా పెడతారని ఎంఎల్ఏ గా ఉన్నప్పుడు ప్రభుత్వ భూమిలో ఉన్నవారికి క్రమబద్ధీకరించాలని అసెంబ్లీలో మాట్లాడినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గూగుల్ రామస్వామి నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయుడు రవీందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, ఖానాపూర్ మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్స్, క్లస్టర్ బాధ్యులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి

అక్షర దర్బార్, ఆత్మకూరు: ఆత్మకూరు మండల కేంద్రంలో జాతీయ రహదారికి ఆనుకొని ఏర్పాటు చేయనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు మండల ప్రజలకు కృషి చేయాలని ఆత్మకూరు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు. బుధవారం పలు అంశాలపై తీర్మా నం చేసి ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాకే

# ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలి

అక్షర దర్బార్ ఆత్మకూర్ : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలకే ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు సుకుమార్ మాదిగ మాట్లాడారు. అనుకూలంగా 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా అదే రోజు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని, ఇదివరకు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లలో ఎస్సీల వర్గీకరణ అమలు అయ్యేలాగా మాదిగలకు న్యాయం చేస్తామని అన్నారని అన్నారు. రేవంత్ రెడ్డి మాదిగలను నమ్మి ంచి మోసం చేశాడని, మాదిగల గొంతు కోశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ఆత్మ పరిశీలన చేసుకొని మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఎస్సీల వర్గీకరణకు రేపు జరగబోయే అసెంబ్లీ సాక్షిగా చట్టబద్ధత కల్పించాలన్నారు. ఇదివరకు ఇచ్చిన నోటిఫికేషన్లలో కూడా వర్గీకరణ అమలు చేసి మాదిగలకు సంపూర్ణమైన న్యాయం చేయాలని, లేని పక్షంలో మాదిగ జాతి నుండి కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి తీవ్ర వ్యతిరేకత వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుకుమార్

# 19న రాష్ట్ర బడ్జెట్

- 27 వరకు అసెంబ్లీ..
- హోలీ, సండే సెలవు
- ఇవాళ సమావేశానికి హాజరైన కేసీఆర్
- ఆరు నెలల తర్వాత అసెంబ్లీకి ప్రతిపక్ష నేత
- స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



అక్షరదర్బార్, హైదరాబాద్: ఈనెల 27 వరకు తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. బుధవారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. అనంతరం శాసనసభ రేపటికి వాయిదాపడింది. ఆ తర్వాత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. శాసనసభ భవనంలోని స్పీకర్ చాంబర్‌లో జరిగిన సమావేశంలో ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ తరపున మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈనెల 19న రాష్ట్ర బడ్జెట్‌ని ప్రవేశపెట్టేందుకు తీర్మా నించారు. గురువారం (13న) గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మా నంపై చర్చ జరుగనున్నది. 14న హోలీ పండుగ సందర్భంగా అసెంబ్లీకి సెలవు ఉంటుంది. 19న అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెడుతారు. 20న సెలవు, 21న బడ్జెట్‌పై సాధారణ చర్చ ఉంటుంది. 22, 24, 25, 26 పద్దులపై, 27 ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరుగనున్నది.

### అసెంబ్లీలో కేసీఆర్ 40 నిమిషాలు

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరు నెలల తర్వాత ఇవాళ అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. గంట ముందే వచ్చిన ఆయన నేరుగా ఎల్పీ కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. అనంతరం సభకు వచ్చారు. గవర్నర్ ప్రసంగం పూర్తవగానే నేరుగా నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క బీఏసీ సమావేశానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదు. మొత్తంగా గవర్నర్ ప్రసంగం 40 నిమిషాలు జరగ్గా.. సభలోనే కేసీఆర్ ఉన్నారు. అయితే ప్రధాన ప్రతిపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదన్న విమర్శల నేపథ్యంలో.. ఈసారి సమావేశాలకు హాజరవడం హాట్ టాపిక్‌గా మారింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి పట్టం

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు రాం రాం
- బీజేపీలోకి భారీగా చేరికలు
- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నల్లబెల్లి, అక్షర దర్బార్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తుందని వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం నల్లబెల్లి బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్, ముచ్చింపుల గ్రామ బూత్ అధ్యక్షుడు ఊటుకూరి చిరంజీవి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి పలువురు బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి ఆయన కమలం కండువాలు కప్పి ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ దొమ్మ టి శ్రీను గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని మల్లికార్జున్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కక్కెర్ల సమ్మ య్య గౌడ్, బత్తిని కుమారస్వామి గౌడ్, దొమ్మ టి బచ్చలు, ఈరగోని లింగయ్యతో పాటు పలువురు బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వల్లే పార్వతాలు, పెరుమాండ్ల కోటి, ముచ్చింపుల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ధర్మా రం క్రాంతికుమార్, బోట్ల ప్రతాప్ పాల్గొన్నారు.



బీజేపీలో చేరిన వారితో రాణా ప్రతాప్ రెడ్డి

# సన్నబియ్యం మింగుతున్నారు

## రేషన్ డీలర్ల నయా దందా ..




- అక్రమార్కులకు ఆహారంగా మారుతున్న వైనం
- వరంగల్ కేంద్రంగా ఓ వ్యాపారి ఇష్టారాజ్యం
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం పక్కదారి

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్‌బియ్యం కొందరు అక్రమార్కులకు ఆహారంగా మారుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లు ఖర్చు చేసి పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా పక్కదారి పడుతోంది. ముఖ్యంగా ఇటీవలి కాలంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం దందా జోరుగా సాగుతోంది. బోనస్ కోసం రైతులు పండించడంతో సన్నవడ్లు సాగు పెరిగింది. ప్రభుత్వం కొనుగోలు చేసే దాంట్లో సన్న వడ్లే ఎక్కువగా ఉంటున్నాయి. రైస్ మిల్లుల నుంచి ఎంఎల్ఎస్ పాయింట్లకు ఎక్కువశాతం సన్న బియ్యమే వస్తోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని అధికారికంగా ప్రకటించకపోవడంతో కొందరు రేషన్ డీలర్లు, సివిల్ సప్లై అధికారులు, వ్యాపారులకు కలిసి వస్తోంది. ముఖ్యంగా కొందరు రేషన్ డీలర్లు.. కార్డుదారులకు సన్నబియ్యం ఇవ్వకుండా వ్యాపారులకు అమ్ము కుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈవిషయం కార్డుదారులకు తెలియక దొడ్డు బియ్యం లెక్కనే కిలోకు రూ. 8 నుంచి 10 వరకు తీసుకుంటూ నష్టపోతున్నారు. ఇప్పటికే సన్నబియ్యం పంపిణీలో గోడౌన్ ఇన్‌చార్జిలు క్వింటాల్ రూ. 2 వందలు కమీషన్ తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. తాజాగా రేషన్ డీలర్లు, వ్యాపారులు కుమ్మక్కై సన్నబియ్యాన్ని బుక్కుతూ కార్డు దారులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారనే ఆరోపణల ున్నాయి.

### వరంగల్ కేంద్రంగా ఓ వ్యాపారి దందా..

ఉమ్మ డి జిల్లాలో కొంతమంది సివిల్ సప్లై అధికారులు, రేషన్ డీలర్లు, వ్యాపారులు సన్నబియ్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు వస్తు న్నాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఒక వ్యక్తికి ఆరు కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా బియ్యం అందజే స్తున్నది. ఆహార భద్రత కార్డు ద్వారా కుటుంబంలోని సభ్యుల సంఖ్యతో సంబంధం లేకుండా ఒక్కొక్కరికి ఆరు కిలోలు, అంత్యోదయ కార్డుదారులకు 35 కిలోల చొప్పున అందిస్తున్నారు. లబ్ధిదారుల్లో చాలామంది ఆర్థిక స్థోమత ఉన్నవారే ఉన్నారు. వారితోపాటు కొందరు పేదలు కూడా రేషన్‌షాపులో ఇచ్చే దొడ్డు బియ్యం తినకుండా విక్రయిస్తున్నారు. అయితే.. ఇటీవల బోనస్ కోసం రైతులు సన్న వడ్లనే పెద్ద ఎత్తున సాగుచే శారు. ప్రభుత్వం కొన్నదాంట్లో కూడా సన్నవడ్లే అధిక శాతం ఉంటున్నాయి. ఈక్రమంలోనే ప్రభుత్వం నుంచి రైస్ మిల్లులకు అక్కడి నుంచి ఎంఎల్ఎస్ గోదాంలకు ఈ సన్నబియ్యమే ఎక్కువగా సరఫరా అవుతున్నాయి. ఇదే కొందరు గోదాం ఇన్‌చార్జిలకు, రేషన్ డీలర్లకు, వ్యాపారులకు కలిసివచ్చింది. ఈ విషయం వినియోగదారులకు తెలియకపోవడంతో రేషన్ డీలర్లు అక్రమాలకు తెరలేపారు. తమ దుకాణాల్లో బియ్యం తీసుకునేందుకు వచ్చిన వినియోగదారులకు సన్న బియ్యం ఇవ్వకుండా దొడ్డు బియ్యం మాదిరిగానే కిలోకు రూ. 10 నుంచి రూ. 12, పట్టణాల్లో రూ. 15 నుంచి రూ. 18 వరకు ఇస్తున్నారు. ప్రతినెలా రేషన్ షాపుల్లో మిగిలిన సన్నబియ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా వ్యాపారులకు అమ్ము కుంటూ సొమ్ము చేసు కుంటున్నారు. వరంగల్ కేంద్రంగా ఓ వ్యాపారి ఈ దందాలో ఆరితేరినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

# అసలేం జరిగింది?

## సంచలనం సృష్టించిన అక్షరదర్బార్ కథనాలు

- రంగంలోకి ప్రభుత్వ నిఘా వర్గాలు
- 24 ఎకరాల భూమి అక్రమ రిజిస్ట్రేషన్ పన్నాగంపై ఆరా..
- ఆత్మకూరులోని అప్పటి తహసీల్దార్ వ్యవహారంపై కూపీ..
- ప్రస్తుతం హన్మకొండ జిల్లాలోనే విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం
- త్వరలోనే ప్రభుత్వానికి అధికారుల నివేదిక
- రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో తీవ్ర చర్చనీయాంశం

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : సక్సేషన్‌ను అడ్డుపెట్టు కొని వారసత్వ ఆస్తి మార్పిడి విషయంలో తహసీల్దార్ రూ. 24 లక్షలు డిమాండ్ చేసినట్లు అక్షరదర్బార్ పత్రికలో రెండు రోజులు ప్రచురితమైన కథనాలు రెవె న్యూశాఖలో కలకలం రేపాయి. హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని ఓగ్రామంలో 24 ఎకరాలక ుపైగా భూమికి సంబంధించి వారసత్వ హక్కు పత్రాల కోసం రెండున్నర ఏండ్ల క్రితం అప్పటి తహసీల్దార్ బాధితుడిని ఎకరానికి రూ. 1 లక్ష చొప్పున మొత్తం 24 లక్షలు డిమాండ్ చేశాడంటూ అక్షరదర్బార్ వెలుగు లోకి తేవడంతో ప్రభుత్వ నిఘా వర్గాలు రంగంలోకి దిగాయి. ఈ మొత్తం వ్యవహారంపై అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. అసలు 24 ఎకరాలకు వారసులు ఎవరు? అప్పటి మండల రెవెన్యూ ఆఫీసర్ సక్సేషన్ ఫైల్‌ని హోల్డ్‌లో ఎందుకు పెట్టారు ? వారసుడికి తెలియకుండానే తన తండ్రి పేర ఉన్న భూమిని ముగ్గురి పేర అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసేందుకు స్కెచ్ వేసిందెవరు ? అన్న విషయాలపై కూపీ లాగుతున్నట్లు సమాచారం. గతంలో ఆత్మకూరులో పనిచేసిన సదరు తహసీల్దార్ ప్రస్తుతం ఇదే జిల్లాలోని మరో మండలంలో విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిసింది. అంతేగాక ఇక్కడ కూడా సార్ తగ్గేదేలే అన్నట్లు ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఇటీవల పెద్ద ఎత్తున ఆరోపణలు రావడంపైనా నిఘా అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం.

### అసలేం జరిగింది..

హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని ఓ గ్రామంలో 24 ఎకరాలకుపైగా భూమి ఉంది. 1999లో యజమాని మరణించడంతో అతడి వారసుడు తనకు



ఎకరానికి రూ. 1 లక్ష

- 24 ఎకరాలకు రూ. 24 లక్షలు డిమాండ్
- అడిగిన మొత్తం ఇవ్వకపోవడంతో హోల్డ్‌లో ఫైల్
- అంతేగాక నకిలీ పత్రాలతో మొత్తం భూమికి ఎసరు
- ముగ్గురి పేర అక్రమ రిజిస్ట్రేషన్‌కు పన్నాగం
- పథకం బెడిసికొట్టడంతో నిలిచిపోయిన ప్రక్రియ
- హన్మకొండ జిల్లాలో ఓ తహసీల్దార్ బరితెగింపు
- ఉన్నతాధికారులకు బాధితుడి ఫిర్యాదు
- రెండున్నర ఏండ్లుగా న్యాయ పోరాటం
- ఆత్మకూరు మండలంలోని ఓ గ్రామంలో ఘటన
- ఈ మొత్తం వ్యవహారంలో అసలు సూత్రధారి ప్రముఖ డాక్టర్
- మరిన్ని వివరాలు రేపటి సంచికలో..

తండ్రి చనిపోవడంతో ఆయన పేర ఉన్న భూమి హక్కులు బదలాయించాలని దరఖాస్తు పెట్టుకున్న వారసుడికి చుక్కలు చూపించాడు ఓ తహసీల్దార్. 24 ఎకరాల పైచిలుకు వారసత్వ ఆస్తి మార్పిడి కోసం ఎకరానికి రూ. 1 లక్ష చొప్పున మొత్తం 24 లక్షలు డిమాండ్ చేశాడు. పైసలిస్తేనే పని అవుతుందని తేల్చిచెప్పాడు. బిత్తరపోయిన బాధితుడు అంత డబ్బు ఇవ్వలేకపోవడంతో అధికారి కనికరించకుండా ఫైల్‌ని హోల్డ్‌లో పెట్టాడు. అక్కడితో ఆగకుండా దుర్బుద్ధితో తన అధికారం ఉపయోగించి, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి 24 ఎకరాల భూమికి ఎసరు పెట్టాడు. వారసుడికి తెలియకుండానే తన తండ్రి పేర ఉన్న భూమిని ముగ్గురి పేర అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసేందుకు స్కెచ్ వేశాడు. ఈ విషయం బాధితుడి తెలిసి తహసీల్దార్‌ను నిలదీయడంతో ప్రక్రియ నిలిచిపోయింది. కాగా.. 24 ఎకరాలను అప్పనంగా కొల్లగొట్టే పథకానికి ఓ ప్రముఖ డాక్టర్ వ్యూహరచన చేయగా, తహసీల్దార్ అమలు చేసేందుకు యత్నించి విఫలమయ్యాడు. బాధితుడు అప్పటి వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్‌ను కలిసి ఫిర్యాదు చేశాడు. అయితే.. ఏండ్లు గడుస్తున్నా ఎలాంటి చర్యలు లేకపోవడంతో ఇంకా కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నాడు.


–అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

06

అక్షర దర్బార్ 11 Mar 2025 - Page 1 https://www.aksharadarbar.com/epaper/clip/12057

అక్షర దర్బార్‌లో ప్రచురితమైన కథనం..

హక్కు పత్రాలు కల్పించాలని రెండున్నర ఏండ్ల కింత అప్పటి ఆత్మకూరు మండల రెవెన్యూ అధికారికి దరఖాస్తు పెట్టుకున్నాడు. అయితే.. ఫైల్ క్లియర్ చేసేందుకు తహసీల్దార్ ఎకరానికి రూ. 1 లక్ష చొప్పున మొత్తం 24 లక్షలు డిమాండ్ చేశాడు. బాధితుడు రూ. 10 లక్షలు రెండు విడతల్లో రూ. 5 లక్షల చొప్పున ఇచ్చేందుకు ఓకే చెప్పగా తహసీల్దార్ సంతృప్తి చెందలేదు. పక్క జిల్లాలోని ఓ పట్టణంలో మధ్యవర్తుల సమక్షంలో జరిగిన ఈ చర్చలు విఫలమవడంతో తహ సీల్దార్ .. ఆ ఫైల్‌ను మూలనపెట్టాడు. వారసుడి ఫైల్‌ను పక్కన పెట్టిన తహసీల్దార్ అంతటితో ఆగకుండా 24 ఎకరాలకు అనుకుని ఉన్న మరో 25 ఎకరాల భూమి



- కొందరు తహసీల్దార్లకు ఆదాయ వనరుగా మారిన వారసత్వ మార్పిడి..
- విదేశాల్లో ఉంటున్న వారి భూములు, చనిపోయిన తర్వాత వారసుల మధ్య వివాదాలే ఆసరా..

సక్సేషన్ కలెక్షన్ !

మరిన్ని కథనాలు రేపటి సంచికలో

- బాధితులను లక్షల్లో డిమాండ్
- అడిగినంత ఇవ్వకపోతే ముప్పుతిప్పలు
- యజమానులకు తెలియకుండానే దొంగపత్రాలు
- కేటుగాళ్లను రంగంలోకి దింపి అక్రమాలు
- హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో రెండేళ్ల క్రితం ఇలాంటి ఘటన..
- 24 ఎకరాలపైచిలుకు భూమిపై కన్నేసిన మండల రెవెన్యూ ఆఫీసర్
- అక్షరదర్బార్ చేతికి తహసీల్దార్ అక్రమాల చిట్టా..
- మరిన్ని వివరాలు రేపటి సంచికతో

సక్సేషన్‌ను అడ్డుపెట్టుకొని రెవెన్యూశాఖలోని కొందరు అధికారులు బరితెగించి అక్రమాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా కొంతమంది తహసీల్దార్లు విదేశాల్లో ఉంటున్న వారి భూములు, చనిపోయిన తర్వాత వారసుల మధ్య వివాదాలను ఆసరాగా చేసుకుంటూ ఆస్తి మార్పిడి కోసం లక్షల్లో డిమాండ్ చేస్తున్నారు. అడిగినంత ఇవ్వలేని పరిస్థితుల్లో బాధితులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. మరికొందరైతే కోట్ల రూపాయల భూమిని కొల్లగొట్టేందుకు ఏకంగా దొంగపత్రాలు సృష్టించి కేటుగాళ్లను రంగంలోకి దింపి వారి పేర అక్రమ రిజిస్ట్రేషన్లు చేసేందుకు సిద్ధపడుతున్నారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో రెండేళ్ల కిందట పనిచేసిన ఓ తహసీల్దార్ ఇలాంటి దోపిడీకి తెగబడ్డాడు. వారసత్వ ఆస్తి మార్పిడి విషయంలో భారీ మొత్తం డిమాండ్ చేశారు. రూ. 10 లక్షలకు డీల్ కుదిరినప్పటికీ సార్ ఒప్పుకోకుండా హోల్డ్‌లో పెట్టారు. అంతేగాక.. మరో అడుగు ముందుకేసి వారసులకు తెలియకుండానే వారికి సంబంధించిన సుమారు 24 ఎకరాలపైగా భూమిని ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం కబ్జాదారులకు అప్పగించే పన్నాగం పన్నారు. అక్రమార్కులకు భూమి కట్టబెట్టేందుకు సార్ కుదుర్చుకున్న డీల్ ఎంత ? సదరు తహసీల్దార్ అక్రమాల చిట్టాకు సంబంధించిన పూర్తి వివరాలు రేపటి నుంచి..

-అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

అక్షర దర్బార్ 10 Mar 2025 - Page 1 https://www.aksharadarbar.com/epaper/clip/12058

అక్షర దర్బార్‌లో ప్రచురితమైన కథనం..

యజమాని (నగరంలోని ఓ ప్రముఖ వైద్యుడు)తో సంప్రదింపులు జరిపాడు. పెద్ద మొత్తంలో డీల్ కుదు ర్చుకున్న తర్వాత ఆ పెద్ద మనిషి సూచించిన విధంగా పథకం అమలు చేసేందుకు తహసీల్దార్ ఓకే చెప్పాడు. భూమి యజమాని చనిపోయే ముందు ముగ్గురి పేర 24 ఎకరాలు అమ్మి నట్లుగా సంతకాలు పెట్టినట్లు సాదా కాగితాలు సృష్టించారు. ఆ కాగితాలతో ముగ్గురి పేర 24 ఎకరాల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రయత్నించాడు. ముగ్గురిలో ఒకరి పేర 10 ఎకరాలు, మిగిలిన ఇద్దరి పేర చెరో 7 ఎకరాలు కట్టబె ట్టేందుకు రెడీ అయ్యాడు. విషయం తెలుసుకున్న బాధితుడు తహసీల్దార్‌ను నిలదీయగా.. మీ నాన్న తాను మరణించే మందు 24 ఎకరాలను ఆ ముగ్గురికి సాదా పేపర్‌పై రాసిచ్చారని చెప్పడంతో బాధితుడు ఖంగుతిన్నాడు. తనకు జరిగిన అన్యాయంపై పోలీస్ ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేయడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయింది.

# మటన్ వండలేదని మర్డర్ చేసిండు

- ప్రాణం తీసిన మాంసం కూర
- భార్యను హత్య చేసిన భర్త
- మానుకోట జిల్లాలో దారుణం



అక్షరదర్బార్, మహబూబాబాద్: ఇంట్లో తన భార్య మటన్ కూర వండలేదని కోపంతో ఊగిపోయిన భర్త, ఆమెపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఆమె తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయింది. ఈ అమానుష ఘటన మహబూబాబాద్ జిల్లాలో జరిగింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం : మహబూబాబాద్ జిల్లాలోని సీరోల్ మండలం బూరుగు చెట్టు తండా పరిధి మాంజా తండాకు చెందిన మాలోతు కళావతి(38), బాలు భార్యాభర్తలు. వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. మంగళవారం రాత్రి వంట విషయంలో భార్యాభర్తల మధ్య వివాదం చోటుచేసుకుంది. అనంతరం భార్య కళావతి మాంసం(మటన్ కర్రీ) కూర వండలేదని నెపంతో బాలు ఆమెను కొట్టడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. తన కుమార్తెను అల్లుడైన బాలు 'మాంసం కూర వండలేదనే కోపంతో దారుణంగా కొట్టి చంపాడు' అని ఆరోపిస్తూ మృతురాలి తల్లి ఇస్లావత్ లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై నాగేష్ తెలిపారు.

# ఆదాయం రూ.18 వేల కోట్లు.. ఖర్చులు రూ. 22 వేల కోట్లు..

- మిగిలిన ఖజానాతోనే సర్కార్ నడిచేది
- జీతాలు ఓ రోజు అటో ..ఇటో అయితే అర్థం చేసుకోండి
- ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే..
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- రవీంద్రభారతిలో కొలువుల పండుగ
- జూనియర్ లెక్చరర్లరకు నియామక పత్రాలు



అక్షర దర్బార్, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆదాయం ప్రతినెలా రూ.18 వేల కోట్లుగా ఉందని.. ఖర్చులు మాత్రం 22 వేల కోట్లుగా ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్ రవీంద్రభారతిలో కొలువుల పండుగలో భాగంగా జూనియర్ లెక్చరర్లకు నియామకపు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ప్రభుత్వం ఆదాయం, అప్పులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతినెలా తెలంగాణ ఆదాయం 18 వేల కోట్లు ఉంది. ప్రతి నెలా ఖర్చులు మాత్రం 22 వేల కోట్ల వరకు ఉంటున్నాయి. జీత భత్యాలకు 6 వేల 500 కోట్లు ఖర్చవుతుంది. రాష్ట్ర అప్పులకు మరో 6 వేల 500 కోట్లు ఖర్చవుతున్నాయి. మిగిలిన 5 వేల కోట్ల రూపాయలతోనే ప్రభుత్వాన్ని నడపాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి కొన్ని పథకాలకు ప్రాముఖ్యత తగ్గించాల్సి వచ్చిందన్నారు. ఏం చేయట్లేదని , దిగిపోమని బీఆర్ఎస్ అంటోంది. ఐదేండ్లు సీఎంగా ఉండాలని ఎన్నుకుంది మీరే కదా..? దిగిపో దిగిపో అని బీఆర్ఎస్ గగ్గోలు పెడుతోందన్నారు. లక్ష కోట్లు పెట్టి కడితే కట్టుడు కూలుడు అయ్యింది.. కాళేశ్వరం కాదు.. కాలేశ్వరం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని బీఆర్ఎస్ పై ఫైర్ అయ్యారు. జీతాలు ఓ రోజు అటో ఇటో అయితే అర్థం చేసుకోండని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ప్రభుత్వం దగ్గర ఉంటే వాటిని ప్రజలకే ఇస్తామని.. దాచుకోవటానికి ఏమీ లేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మీ ముందే ఉంచుతున్నాను.. మీరు ఏం చెబితే అలాచేద్దాం అంటూ ప్రజలనుద్దేశించి అన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

# ఘనంగా ఎల్బీ విద్యా కళాశాల వార్షికోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రియాజ్

అక్షరదర్బార్, వరంగల్ : వరంగల్ ములుగు రోడ్డులోని లాల్ బహదూర్ విద్యా కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ హాజరై కాబోయే ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మంచి ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకోవాలని.. కాలేజీ పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఇదే కాలేజీ లో మొదటి లెక్చరర్‌గా నియామకం అయ్యానని ఇప్పుడిదే కాలేజీకి గెస్ట్‌గా వచ్చానని అన్నారు. ఎల్బీ కాలేజీ ఒక బ్రాండ్ అని సంతోషాన్ని వెలిబుచ్చారు. లెక్చరర్లకు, విద్యార్థులకు సూచనలు ఇచ్చి తన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి జ్ఞాపికలను అందజేశారు. ఆద్యంతం సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. విశిష్ట అతిథిగా కాకతీయ యూనివర్సిటీ విద్యావిభాగం డీన్ ప్రొఫెసర్ రామ్ నాథ్ కిషన్, కాలేజీ చైర్మన్ శ్యాం సుందర్, సెక్రటరీ ప్రేమ్ కుమార్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ జస్పాల్ సింగ్, ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసాద్, లెక్చరర్స్, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.




# వ్యాధులకు కారణం మానసిక స్థితే..

- కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రాంచంద్రం
- వర్సిటీలో ముగిసిన జాతీయ సదస్సు




అక్షరదర్బార్, కేయూ క్యాంపస్: వ్యక్తి శరీర రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్నా, అతని మానసిక స్థితి దాన్ని ప్రభావితం చేయగలదని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం పేర్కొన్నారు. కాకతీయ యూనివర్సిటీ జంతుశాస్త్ర విభాగంలో రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ సదస్సు ముగింపు ఉత్సవ కార్యక్రమంలో రామచంద్రం ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. సైకాలజీ & ఇమ్యూనాలజీ కలిసి పనిచేస్తే, మానసికంగా ధైర్యంగా ఉండే వ్యక్తుల్లో వ్యాధులను ఎదుర్కొనే శక్తి పెరుగుతుందని మానసిక శాస్త్రవేత్తలు చెప్తున్నారని అన్నారు. ఈ జాతీయ సదస్సు ఇమ్యూనాలజీ, బయోటెక్నాలజీ, జీనోమిక్స్, ప్రోటియోమిక్స్ వంటి ఆధునిక శాస్త్ర విభాగాలపై దృష్టి సారించినా, సైకాలజీ (మనోవిజ్ఞానం) కూడా ఇవన్నీ మన జీవితాలపై ఎలా ప్రభావం చూపుతున్నాయో అర్థం చేసుకోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. మానసిక ఆరోగ్యంపై బయోటెక్నాలజీ ప్రభావం ఉంటుందని, బయోటెక్నాలజీ ద్వారా అభివృద్ధి చేయబడుతున్న కొత్త ఔషధాలు, థెరపీలు డిప్రెషన్, ఆంగ్జైటీ, న్యూరోడిజెనరేటివ్ వ్యాధుల చికిత్సలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నాయని అన్నారు. విజ్ఞానం ఎప్పుడూ సమాజ శ్రేయస్సు కోసం వినియోగించబడాలని కోరారు. జాతీయ సదస్సు నిర్వాహకులు ప్రొఫెసర్ వెంకయ్య, యునివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ మనోహర్, మాజీ ప్రిన్సిపాల్ సురేష్ లాల్, యూజీసీ కో ఆర్డినేటర్ మల్లికార్జున్ రెడ్డి, చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఈసం నారాయణ, సెమినార్ డైరెక్టర్ షమిత, జంతుశాస్త్ర ఆచార్యులు మామిడాల ఇస్తారి పాల్గొన్నారు.

# సాగునీటి సమస్యకు బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణం

- ఎర్రబెల్లి నిర్లక్ష్యంతోనే చెక్ డ్యాంలు ధ్వంసం
- పాలకుర్తి ఎమ్మె ల్యే పై బీఆర్ఎస్ నాయకులే దుష్ప్రచారాలు

అక్షర దర్బార్, తొర్రూరు : సాగునీటి సమస్యలు తలెత్తి తమ పొలాలు ఎండిపోవడానికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని తొర్రూరు మండలంలోని సోమవరపుకుంట తండాకు చెందిన రైతులు వాపోయారు. బుధవారం సోమవరపు కుంట తండా రైతులు మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంట్రాక్టర్ల దగ్గర డబ్బులు తీసుకొని చెక్ డ్యాంలను నాణ్యతలోపంగా నిర్మించారని, ఆ చెక్ డ్యాంలు నాణ్యత లేకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా కొట్టుకు పోయాయని గుర్తు చేశారు.